





ధర్మము

విచారణ

అశోకుని ఎర్రగుడి శిలాశాసనములు







సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ



గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద



గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.
ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120034112

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc ×

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre

Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
• Rashtrapati Bhavan • CMU-Books • Sanskrit • TTD,Tirupathi • Kerala Sahitya Akademi	• INSA	• Times of India • Indian Express • The Hindu • Deccan Herald • Eenadu • Vaartha	• Tamil Heritage Foundation • AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900	1901-1910	1911-1920	1921-1930	1931-1940	1941-1950	1951-

Subject

Astrophysics	Biology	Chemistry	Education	Law	Mathematics	Mythology	Religion	For more subjects...

Language

Sanskrit	English	Bengali	Hindi	Kannada	Marathi	Tamil	Telugu	Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆంధ్ర ప్రభుత్వ ఎపిగ్రఫీ ప్రచురణ సంఖ్య 9

అశోకుని ఎఱ్ఱగుడి శిలాశాసనములు

రచయిత:

డాక్టరు రాయప్రోలు సుబ్రహ్మణ్యము, ఎం ఏ, పిహెచ్ డి,
ఎఫ్ ఆర్ ఎ ఎస్ (లండన్)

సూపరింటెండింగు ఆర్కియాలజిస్టు, ఆర్కియాలజికల్ సర్వేశాఖ
భారత ప్రభుత్వము, న్యూ ఢిల్లి



సంపాదకులు:

డాక్టరు యన్ రామేశన్, ఎం ఏ, పిహెచ్-డి, ఐ ఏ యస్
ఎఫ్ ఆర్ ఎ ఎస్ (లండన్)

పురావస్తుశాఖ డైరెక్టరు - రెవెన్యూబోర్డు మెంబరు

ఆంధ్రప్రదేశ ప్రభుత్వ పురావస్తుశాఖ ప్రచురణము
హైదరాబాదు.
1975

తొలిమాట

ప్రాచీన భారత లేఖనములలో సింధులోయ నాగరికతకు చెందిన ముద్రలపై గానవచ్చు అక్షరముల తర్వాత క్రీస్తు పూర్వము మూడవ శతాబ్ది నాటి మౌర్య చక్రవర్తియగు అశోకుని శాసనముల లిపియే చెప్పదగి యున్నది సింధు నాగరికత ముద్రలపై నున్న అక్షరములను అశోక శాసనాక్షరములతో పోల్చి చదువుటకు వీలగు వేరొక లిపి ఆ మధ్య కాలమున కానరాదు కనుక భారతీయ లిపులలో సువ్యక్తముగ నున్న ప్రాచీన లిపి అశోకుని శాసన లిపియే ఈ చక్రవర్తి వ్రాయించిన శిలాశాసనముల సంపుటి ఆంధ్రదేశమునందు కర్నూలు మండలములోని జొన్నగిరి - ఎఱ్ఱగుడి గ్రామముల యొద్ద నున్న కొండపై నున్నట్లు 1928 లో మొదట కనుగొనబడెను కాని వాటి పూర్తి పాఠము 1957-58 లో గాని ఎపిగ్రాఫియా ఇండికాలో ప్రచురింపబడలేదు ఆ సమ్రాట్టు యొక్క దక్షిణ రాష్ట్ర రాజధాని యగు సువర్ణగిరి సొర్నగిరి' 'జొన్నగిరి'గా మార్పునొందెనని పలువురి నిశ్చితాభిప్రాయము ఆ రాజు తన ధర్మ ప్రబోధములను అప్పటి ప్రజా సామాన్యము మాటాడు భాషయందే వ్రాయించెనని కూడ నిశ్చయించిరి గనుక ఇచటి ప్రజలు క్రీస్తు పూర్వము కొన్ని శతాబ్దములనుండి ఈ శాసన భాషయగు ప్రాకృత భాషను మాట్లాడుచుండెడి వారనియు, అందలి బ్రాహ్మీ లిపియే వారి వ్రాత కట్టు అనియు చెప్పవలసి యున్నది తెలుగు ప్రజల ప్రాచీన చరిత్రకు మొదటి ఆధారము ఈ అశోకుని జొన్నగిరి శాసనములే కనుక వీటిని నేటి తెలుగు ప్రజలకు తెలియునట్లు ప్రకటించుట అవసరమని కొందరు ప్రముఖులు సూచించుట చేత 1971 లో రాష్ట్ర శాసనసభయందు అమాత్యవర్యులు అశోకునియొక్క యీ ధర్మ శాసనములను సులభమగు తెలుగులోనికి అనువదించి ప్రకటించుదుమని వాగ్దానము చేసియుండిరి తదనుగుణముగ నీ బాధ్యత ఆంధ్రప్రదేశ ప్రభుత్వ పురావస్తుశాఖ కొసగబడెను ఆ శాఖకు చెందిన సలహా సంఘము డాక్టరు రాయప్రోలు సుబ్రహ్మణ్యముగారిని ఈ శాసనముల సంపుటిని అనువదించ కోరుచు 1971 లో తీర్మానించిరి

ఈ శాసనములకు క్రొత్తగా ప్రతిరూపములు సేకరించుటకు కొంత కాలము పట్టెను వీటిలో ననేక భాగములు శిలాతలములు నునుపుగ లేకపోవుటచే అస్పష్టముగ నుండెను వాటిని సావకాశముగ పరిశోధించి పాఠాంతరములను స్వీకరించుచు డాక్టరు సుబ్రహ్మణ్యముగారు మిక్కిలి శ్రమతో ఈ రచన గావించి యుండిరి బ్రాహ్మీ లిపియందు, ప్రాకృత, పాలి భాషలయందు వారికి గల వైదుష్యము

అనుభవము అమానమగుటచే తోడుకొని యితర శాసనములతో పరిపోల్చుచు ఆంధ్ర దేశము నందలి యీ తొన్నగిరి పాఠములను సమగ్రముగ తెలుగులో పరిష్కరించిరి ఆ ధర్మ నిబంధములను నిర్దుష్టముగ తేటతెలుగులో వివరించుట వీరి రచనా విశేషము వారు వ్రాసిన ఉపోద్ఘాతము ఉపసంహారములు విషయమును సుబోధ మొనర్చుటలో తోడ్పడగలవు అయ్యది ఒక సామాన్యమునకేగాక విద్యార్థులకు, విద్వాంసులకు పరిశోధకులకు పలువిధములుగ తోడ్పడగలదు శాసన మూలములు ప్రాకృతభాషలోనే నేటి తెలుగు లిపిలో వ్రాయబడుటచేత భాషా శాస్త్రము నభ్యసించు వారికిని, వీని బోధకమగుటచే పాఠశాలలందు బాలబాలికలకును ఈ చిన్ని పొత్తము మిక్కిలి ఉపయుక్తము కాగలదు ఇట్టి అమూల్యమగు రచనను సమకూర్చిన డాక్టరు సుబ్రహ్మణ్యము గారికిని, ప్రోత్సహించిన రాష్ట్ర ప్రభుత్వము వారికిని తెలుగు ప్రజలు సర్వదా కృతజ్ఞులు

చక్కని పటములతో ఈ పొత్తమును నిర్దుష్టముగ ముద్రించుటలో తోడ్పడిన పురావస్తు శాఖోద్యోగులు ఎక్స్‌ప్రెస్ ప్రెస్సు ఉద్యోగులు ప్రశంసార్హులు

పురావస్తుశాఖ,
ఆంధ్రప్రదేశ్
6-2-1976

పి. వి. పరబ్రహ్మశాస్త్రి,
డిప్యూటి డైరెక్టరు (ఎపిగ్రఫి)

విషయసూచిక

అశోకుని ఎర్రగుడి శాసనములు

— డాక్టరు రాయప్రోలు సుబ్రహ్మణ్యం, M.A., Ph.D

ఎర్రగుడి గ్రామము కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకాలో గుత్తి రైల్వే స్టేషనుకు వాయవ్యముగ సుమారు 8 మైళ్ల దూరమున గలదు ఈ గ్రామమునకు పశ్చిమమున చిన్న రాతిగుట్ట కలదు ఈ గుట్టకు 'ఏనుగకొండ' యని, నల్లఏనుగకొండ' యని పేర్లుకూడ కలవు ఈ గుట్టలో ఆరు రాలపైన శాసనములు చెక్కబడియున్నవి ఈ శాసనములను తొలుదొల్త కనుగొన్న వ్యక్తి భూగర్భశాఖకు చెందిన ఎ ఘోషు ఇతడు 1928లో ఖనిజములను కనిపెట్టుటకై ఈ ప్రాంతములో పనిచేయ పంపబడినాడు ఈ రాలపైనున్న వ్రాతలను జూచి ఈ ఉద్యోగి నాటి పురాతత్త్వ శాఖ డైరెక్టరు జనరల్ హెచ్ హార్‌గ్రీవ్స్‌గారికి తెలియబర్చగా వారతడు తన క్రింది ఉద్యోగియైన శ్రీ దయారాం సహానిగారిని ఈ శాసన పరిశోధనకై పంపిరి సహానిగారు నాటి శాసనపరిశోధన శాఖాధ్యక్షులైన శ్రీ హరప్రసాదశాస్త్రిగారితో ఎర్రగుడి దర్శించి 1929 ఫిబ్రవరిలో ఈ శాసనములకు ముద్రలను తీసిరి వీరు పరిశోధించిన శాసనములలో అశోకుని శాసన వర్గమునకు చెందిన 4, 12 శాసనములు మాత్రము లేవు తర్వాత తర్వాత శాసన పరిశోధన శాఖలో పనిచేసిన విశ్వనాథగారు వీటినికూడ కనుగొని ముద్రలను తీసిరి ఈ శాసనముల ప్రాముఖ్యతను గురించి నాటి పురాతత్త్వ శాఖ డైరెక్టరుగారు 1929 జూన్ 11వ తేదీన పత్రికాప్రకటనకూడ చేసియున్నారు

ఇట్లు అధికారులు ఈ శాసనము పరిశోధించి పరిష్కరించి, ప్రచురించు ప్రయత్నములోనుండగనే ఆంధ్ర చరిత్ర సంస్కృతి పరిశోధనే పరమావధిగ జీవించి శాసన పరిశోధనలో తనకుతానే సాటియైన కీ శే మల్లంపల్లి సోమశేఖరశర్మగారు మద్రాసు విశ్వవిద్యాలయంలో చరిత్రశాఖకే వెలుగు తెచ్చిన డాక్టరు నేలటూరు వెంకటరమణయ్యగారు కర్నూలుమీదుగ ఎర్రగుడిచేరి ఈ శాసన ముద్రికలను రహస్యముగ తీసి 1929 సెప్టెంబరు 'భారతి' పత్రికలో ప్రచురించినారు

ఈ శాసన పరిశోధకశాఖవారు తమ త్రైమాసిక పత్రిక "ఎపిగ్రాఫియా ఇండికా"లో ప్రచురించవలెనని ఆ కార్యభారమును శ్రీ హరప్రసాదశాస్త్రిగారికి వదలిపెట్టిరి కాని వారి ఉద్యోగవిరమణవాటికి వారి విమర్శక వ్యాసము పూర్తికాలేదు వారి తర్వాత శ్రీ దయారాం సహానిగారు ఈ పనిని చేయబూనిరి గాని వారి అకాల మరణముతో ఈ శాసన ప్రచురణ ఆగిపోయినది తర్వాత డాక్టరు ఎస్ సి చక్రవర్తిగారు తాము స్వయముగ ఎర్రగుడి వెళ్లి శాసన ముద్రికలను తీయించి శాసన మూలమును

చిత్తువ్రాతకొనివెళ్ళిరి వారుకూడ ఈ కార్యమును పూర్తిచేయకనే కీర్తిశేషులైరి వీరి సహాయముతో లభించిన ముద్రలతో శ్రీ బేణి మాధవ బారువాగారు తమ 'అశోకుని శాసనములు' అను గ్రంథములో ఈ శాసన ప్రాశస్త్యమును గూర్చి వివరించిరి ఈ శాసనమును పూర్తిగ శాసన పరిశోధక కార్యాధ్యక్షులుగ నుండిన శ్రీ డి సి సర్కారుగారు 1957-58 లో 'ఎపిగ్రాఫియా ఇండికా'లో ప్రచురించిరి

ఈ శాసనము తొలుదొల్త పరిష్కరించిన శ్రీ దయారాం సహానిగారు శాసన శిలలకు A, B, C, D E, F అని పేరిడిరి శాసనము చెక్కినరాళ్లు సరిగా మలచి నునుపు చేయనందున అక్షరములు సులభముగ గుర్తించి చదువుట కష్టమైనది

వీటిలో 'A శిల సుమారు ఇరవై అడుగుల ఎత్తున కొండకొనపైన గలదు దీని క్రిందిభాగము విరిగిపోయినది ఈ శిల తూర్పుముఖమున 17 అడుగుల 6 అంగుళములు వెడల్పున అశోకుని ధర్మలిపులు I, II ను, చివర III వ ధర్మలిపి శాసనము పైగా కొంచెము పల్లముగనున్న భాగమున XIV వరకు కలవు ఈ శాసనములను చెక్కినప్పుడు శాసనముల ఆద్యంతములను తెలుపుటకు చోటు వదలనందున శాసన మెచ్చట ఆరంభించునో ఎచ్చట అంతమొందునో తెలిసికొనుటకూడ కష్టసాధ్యమైనదే తక్కిన శాసనములుకూడ ఇటులనే ఒక తీరుతెన్ను లేకుండ చెక్కబడినవి శాసనశిల F' మీదనున్న శాసనములు మాత్రము చక్కగనుండి చదువ వీలగుచున్నది

శాసనలిపి :

ఎర్రగుడి శాసనములు బ్రాహ్మీలిపిలో వ్రాయబడినవి దక్షిణదేశమున ముఖ్యముగ ఆంధ్రదేశమునందు నాడు వాడుకలోనున్న లిపి 'బ్రాహ్మి' యే సాధారణముగ బ్రాహ్మీలిపిలో మలచిన శిలాశాసనములు ఎడమనుంచి కుడికి చదువుట ఆచారము 'ఖరోష్ఠి' లిపిలోని శాసనములను కుడినుండి ఎడమకు చదువుట పరిపాటి ఎర్రగుడి శాసనములలో F' శిలమీద మలచిన 'బ్రాహ్మి' శాసనములు కొన్ని ఎడమనుంచి కుడికి, మరికొన్ని కుడినుంచి ఎడమకు వ్రాయబడియున్నవి ఇంతేకాక, కొన్నిచోట్ల అక్షరములు, మాటలుకూడ ఉండవలసిన ప్రదేశములందుకాక వేర్వేరుచోట్ల చెక్కబడియున్నవి ఈ వ్రాత భేదములు ప్రాయశః ఖరోష్ఠి' లిపి వ్రాయుట కలవాటైన వ్రాయసగాండ్రకు ఈ శాసనమును మలచుపనిని అప్పగించుటవలన కలిగియుండవచ్చునని లిపి శాస్త్రజ్ఞుల యభిప్రాయము

శాసనభాష ప్రాకృతము 'F' శిలపైని శాసనభాష, తక్కిన రాళ్ళపైనున్న శాసనభాషకన్న వేరైయున్నందున 'F' శిలాశాసనములు తక్కినవానికన్న ప్రాచీనములని, ఎర్రగుడియందు ప్రప్రథమమున మలచబడిన అశోకుని శిలాశాసనముల లిపియని లిపిశాస్త్రజ్ఞుల యభిప్రాయము

అశోకుని శాసనములను సాధారణముగ గండశిలలపై వ్రాయించిన 'లఘు ధర్మలిపు' లనియు (Minor Rock Edicts) స్తంభములపై వ్రాయించిన శిలా స్తంభ ధర్మలిపులు(శాసనములు) (Pillar Edicts)అనియు, 14 శిలాశాసన సమూహములుగ విభజించుట చరిత్రకారుల ఆచారము లఘుధర్మలిపుల' (Minor Rock Edicts) భాష మాగధి మాగధి భాషలో సంస్కృత 'ర కారము 'ల' కారముగ మార్పుచెందును ఎర్రగుడి యందలి లఘుధర్మలిపులలో మాత్రము ఈ మార్పు కానరాదు ఈ విషయములో ఎర్రగుడికిని గిర్నార్ షహబాజ్‌ఘరి, మన్సెరా అను ప్రదేశములలోని అశోకుని శాసన భాషకును సామ్యము కనబడుచున్నను, 'ణ' కు బదులు 'న', 'ష' కు బదులు 'స' వాడబడియున్నందున భాష మాగధి యని చెప్పవలసియున్నది మైసూరు రాష్ట్రములో మున్న మాస్కి సిద్ధాపుర, జటింగ రామేశ్వరమునందలి అశోకుని శిలాశాసనముల భాషయే ఎర్రగుడి శాసనములందు వాడబడినది.

ఇచటి 'పదునాల్గు ధర్మలిపుల' లోను ర' కు బదులు ల' యే వాడబడినది ఇందలి భాషకును ఒరిస్సాయందలి ధౌళి జౌగడ, కాల్సి శాసనభాషకును చాలవరకు సారూప్యములున్నవి

శాసనకర్త

ఎర్రగుడి శాసనములు చాలవరకు రాజోద్యోగులైన రజ్జుక' ల నుద్దేశించ బడినవి ప్రాయశః ధర్మబోధలకై సువర్ణగిరి నగరమునందున్న 'మహామాత్రుల' కంద చేసిన రాజాజ్ఞలే ఈ శాసనములందు చెక్కబడినవి శాసనోద్దిష్ట విషయము ధర్మాచరణ యందు రాజోద్యోగులేమేమి చేయవలయునో, ఏ ఏ విషయములం దప్రమత్తులై మెలగ వలెనో ఈ శాసనములం దుటంకింపబడినవి

శాసనకర్త మగధ సామ్రాజ్యాధినేత, జంబూద్వీప చక్రవర్తియగు 'ప్రియదర్శి' యనురాజు శాసనమందెచ్చటను ఈతని తలిదండ్రుల గురించిగాని అన్నదమ్ముల గురించి గాని భార్యలను గురించిగాని ఇతర బంధువులను గూర్చిగాని ప్రస్తావింపబడలేదు. కాని మెగస్తనీసు వ్రాసిన "ఇండికా" వర్ణన, పురాణములు కౌటిల్యుని అర్థశాస్త్రము జైన బౌద్ధమత గ్రంథములవలనను మనకు ఈతని పూర్వచరిత్ర కొంత తెలియుచున్నది మరియు, మైసూరు రాష్ట్రములోని మాస్కి శాసనమువలన ఈ ప్రియదర్శి' మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడని తెలియుచున్నది

అశోకుని తండ్రి బిందుసారుడు తాత, మౌర్యసామ్రాజ్య స్థాపకుడైన చంద్రగుప్తుడు అశోకుడు తన శాసనములలో తనకు పూర్వము పాటలీపుత్రమునేలిన రాజన్యులను స్థూలముగ ప్రశంసించినాడు కాని తన బంధువులను గూర్చి ఏమియు తెల్పియుండలేదు ప్రాయశః దీనికి కారణము అతని శాసనములన్నియు తనలో కలిగిన

గోద్యోగంబును నిలుపుటకును ప్రజలలో ధర్మనిరతిని పెంపొందించుటకు అహింసా సిద్ధాంత ప్రచారమునకు తానొనర్చు కార్యకలాపములను తెల్పుటకుద్దేశింపబడి యుండుట వలననేమో

అశోకుని జీవిత విశేషములను, పైనుదహరించిన గ్రంథములవలననేగాక అతని [illegible]ములు పాలిగ్రంథములు బుద్ధఘోషుని 'సమంత పాసాదికా' వలనను తెలిసికొన వచ్చును బుద్ధుని జీవితమున జ్ఞానోదయమెట్లు ముఖ్యమైన ఘట్టమైనట్లు అశోకుని జీవితములో అతని అభిషేచనము ఒక విశిష్టమైన ఘట్టము అతని అభిషేచన కాలము స్థూలముగా శాసనాధారములవలనను ప్రాచీన గాథల ఆధారములతోను నిర్ణయించ వీలగుచున్నది

అశోకుని
ఎఱ్ఱగుడి శిలాశాసనములు

(శాసన పాఠములు ; అనువాదములు)

మొదటి లఘు శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

(F' కందశిలపై చెక్కబడిన శిలాశాసనము)

1 (I)[1] దేవానాంపియే హేవాహా[2](II) అధికాని[3]

2 యహాకమ్ ఉపాసకే (III) నో తు ఖో ఏకం సంవచ్ఛరం పకా[ం]తే

3 హుసం [।] (IV) సాతిరేకే చు ఖో సవచ్ఛరేయం మయా సంఘే ఉపయీ

4 [తే][4] బాఢంచమ్ పకంతే [।] (V) ఇమినా చు కాలేన మిసా[ను] మునిసా

5 [5]దేవేహి తే దాని మిసభూతా [-] (VI) పకమస హి

6(a) ఇయం [[7]] (VII) మహత్పతినేవ పకియ [।] (VIII) ఖు
 (b) [9]ద కేనపి పక

7(a) మామినేన పకిరమే విపులేపి స్వగె ఆరా
 (b) [10]ధితవె [।] (IX) ఎ (ం)[11] తాయచ అఠాయ ఇయం

8 [సా]వనె సావితె [।] (X) అథా ఖుదక మహాలకా ఇమం పి[పా]క మేవూ అం

9 తాచమే జానెవు చిరఠితికా చ


10 ఇయం పకమె హోత విపులం పి చ వఢిసతి అవరధియా దియఢియా [।]

11 (XI) ఇయం చ సావనే సా

12 వాపితె వ్యూథేన 200 50 6 [।]

---

1 వహాని చక్రవర్తి దీనిని అక్షరముగా చదివిరి
2 వహాని 'హేవంహా' అని వ్రాయగా 'హేవంహా ఆ' (= హేవం ఆహా)
3 'అఢతియాని వంవత్సరాని' అను మాటలు లుప్తము
4 ఇచ్చటనుండి 16 అక్షరములు కుడినుండి ఎడమకు చదువవలెను
5 ఇచ్చట అక్షరములు పంక్తికి ఎడముగా తొంచెను పైన వ్రాయబడినవి ఇవి ఎడమ నుంచి కుడికి వ్రాయబడినవి
6 అక్షరములు పై పంక్తికి క్రింద వరిగా లేవు
7 ఇది వగరు పంక్తి కుడినుండి ఎడమకు వ్రాయబడినది
8 ఇచట 'సోహియం' అనుమాట లుప్తము
9 ఈ 6 అక్షరములు 5 వ పంక్తి మొదట వ్రాయబడినవి
10 ఈ అక్షరములు 6 వ పంక్తికి పైన వ్రాయబడినవి
11 ఈ అక్షరములు 7 వ పంక్తిలో వ్రాయబడినవి.



మొదటి లఘుశిలాశాసనము (F గండశిలపై చెక్కబడియున్నది)

మొదటి లఘు శిలానుశాసనము

అనువాదము

1 దేవానాంప్రియుడీ విధముగా వాక్రుచ్చెను

2 ఇప్పటికి రెండున్నర వత్సరములకు పైగా గడచినవి నేను ఉపాసకుడనై

3 నేను మొదటి సంవత్సరకాలము (బౌద్ధధర్మాచరణమునకుగాని, వ్యాప్తికిగాని) తగిన పాటు పడలేదు

4 నేను సంఘముతో ప్రమేయము కల్పించుకొని, బౌద్ధ ధర్మమును దీక్షతో పాటించి ఇప్పటికి సంవత్సరము పైగా అయినది

5 నేటివరకు దేవతలతో కలియనివారుకూడ ఈ కాలములో దేవతలతో చేర గలిగిరి

6 ఈ స్థితి నా బౌద్ధధర్మ ప్రచార ఫలితమే

7 దైవత్వప్రాప్తి ధనికులకు మాత్రమేకాదు

8 దరిద్రుడైనను చిత్తశుద్ధితో ధర్మమాచరించిన స్వర్గప్రాప్తి పొందవచ్చును

9 ఈ కార్యము కొరకే నేనీ శాసనము చేసినది

10 ధనికులు, పేదవారు కూడ ధర్మమాచరించి ప్రాచుర్యము కల్గించుటయం దా సక్తులైన నా రాజ్యములోనేగాక ధర్మము పరరాజ్యములందుగూడ తెలిసి, ధర్మాచరణ యందాసక్తులైనవారు రెట్టింపగుదురు

11 256 దినముల పర్యటనానంతరము నేనీ సందేశమును ప్రకటించితిని

రెండవ అఖు శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

(I) [illegible] దేవానం పియే ఏవం ఆహా [।*] (II) యథా దే

[illegible] [।*]

14 (III) [illegible] [।*]

15 (IV) [illegible] [ం] ఆనా

[illegible] a) [illegible] [।*] (V) [illegible]

(b) [illegible]

[illegible] [।] (VI) [illegible] [।*] (VII) [illegible] (ప్రా)
[illegible] [।*] (VIII) [illegible] [।*] (IX) [illegible]

18 a) [illegible] [।*] (X) హేవం తుంఫె ఆనపయాథ [illegible]
[illegible] [।] (XI) హే

(b) [illegible]

19 [illegible] యానీ [illegible] నకాని యుగ్యాచరియాని బంభనాని చ
[illegible] [।] (XII) హేవం నివేసయా

20 a) [illegible] [।*] (XIII) ఇయం [illegible]
[illegible] [।] (XIV) [illegible]

(b) య [ప]

(c)

d) [హే] [illegible] [।][9]

21 (XV) [illegible] యథారహం [illegible] (ప్ర)
వతితవియె [।*] (XVI) హేసా

22 [illegible] యథారహం [illegible] [।*]
(XVII) యథారహం యథా ఇయం

23 [illegible] (రె) [illegible] హేవం తు[ం]ఫె ఆనపయాథ [illegible][యా]థా చ
[illegible] [।*] (XVIII) హేవం [illegible]

24 [illegible] [।*]

---

1 [illegible] 13వ పంక్తి 10వ పంక్తి క్రింద వ్రాయబడియున్నది
2 ఈ పదము [illegible] వ్రాయబడినది
3 [illegible] పంక్తి [illegible] 13 అక్షరములు కుడినుండి ఎడమకు చదువవలెను
4 [illegible] పంక్తి [illegible] అక్షరములు ఎడమనుండి కుడికి చదువవలెను
5 [illegible] పంక్తి ఎడమనుండి కుడికి చదువవలెను
6 [illegible]
7 చక్రవర్తి [illegible]
8 ఈ అక్షరములు 18వ పంక్తి ముందు వ్రాయబడి యున్నవి
9 ఈ అక్షరములను కుడినుండి ఎడమకు చదువవలెను

రెండవ లఘు శిలానుశాసనము

అనువాదము

1 దేవానాం ప్రియుడీ విధముగ పల్కెను

2 మీరు దేవానాం ప్రియుడు చెప్పిన విధముగనే నడచుకొనవలెను

3 రజ్జుకులకు మీ రాజ్ఞ లివ్వవలెను

4 వారు మీ ఆజ్ఞలను గ్రామసీమలలోని ప్రజలకును అధికారులైన రాష్ట్రికులకును ఈ విధముగ తెలియజెప్పుదురు

5 "ప్రతివారు తమ తల్లిదండ్రులకు అణగియుండవలెను

6 ప్రతివారు పెద్దలను గౌరవించవలెను

7 'ప్రతివారును జీవులపై దయచూపవలెను

8 ప్రతివారును సత్యముచే వచించవలెను

9 ప్రతివారును ధర్మముచే చాటవలెను

10 దేవానం ప్రియుని మాటలుగ పై వాక్యములను మీరు చాటి శాసించ వలెను'

11 ఈ విధముగ గజారోహకులు బ్రాహ్మణులు, రథారూఢులు గురువులైన వారు తమ శిష్యులకు తెలియజెప్పవలెను

12 వారు శిష్యులకు ప్రాచీనాచారము ప్రకారమే బోధించవలెను

13 ఈ ఆజ్ఞ నెల్లరు పాటించవలెను

14 గురువునకున్న గౌరవమిందే గలదు

15 ఈ ఆజ్ఞల పరమావధిని గురువు తన తన బంధువులైన స్త్రీ పురుషులకు తెలుప వలెను

16 ఈ ధర్మమునే సరియైన విధముగ బంధువులలోను శిష్యులలోను అనూచాన ముగ వచ్చుపద్ధతినే చెప్పవలెను

17 మీరు సూచించిన మార్గమునైనచో శిష్యులలో ధర్మదీక్ష ప్రబలుట ఆధారపడి యుండును

18 ఇది దేవానాం ప్రియుని ఆజ్ఞ

శిలాశాసనములు

మొదటి శిలాశాసనము

(ప్రాకృత మూలము)

('A' [illegible] ముఖము ఎడమ వైపు పైభాగము)

1 (I) [illegible] ధమ్మలిపి దేవానంపియేన పియదసిన లా[జి]న [లిఖా]పి[తా]
(II) [illegible] [జీవె]
ఆ[లభి] [illegible] [।*] (III) నోపిచ సమాజె కటవి[యె] [।*]
(IV) [illegible] దేవానంపియె సమాజ[సి]

2 [illegible] [।*] (V) అథిపి [చ] ఏకతియా సమాజా సాధు మతా దేవానం
[illegible] [।*]

3 (VI) పులె మహా[illegible] దేవానంపి[య]స పియదసినె లాజినె అనుదివసం
[illegible] [అల]

4 [illegible] [।*] (VII) సె ఇదాని అ[దా ఇయం] ధమ్మలిపి
[illegible] [యొవసా]నాని ఆలభియంతి [దువె మజులా]

5 ఎకె మిగె [।*] (VIII) సెపి [మి]గె నొ ధువం[।*] (IX) [ఎ]తాని పి చు
[illegible] పాణాని నొ ఆలభియంతి[।*][1]

---

1 [illegible] మూలము [illegible] నడుమ చిన్న గీత గలదు

మొదటి శిలానుశాసనము

అనువాదము

1 ఈ ధర్మశాసనము దేవానంప్రియుడు ప్రియదర్శియైన రాజాజ్ఞచే లిఖింపబడినది

2 ఇచ్చట ఏ సజీవ ప్రాణిని బలి ఇవ్వకూడదు

3 ఇచ్చట ఏ విధమైన వేడుక సమూహము కూడ నిషిద్ధము

4 అట్టి సమావేశములవలన హానికల్గునని దేవానాంప్రియుని అభిప్రాయము

5 అయినను ఒక్కరకమైన సమావేశము మాత్రమే దేవానంప్రియ ప్రియదర్శి మనస్సునకు మంచిదిగ తోచుచున్నది

6 ఆహారముకొరకు ప్రియదర్శి దేవానంప్రియుని మహానసమందు వంటయింటిలో ప్రతిదినము వేలాది జంతువులు వధింపబడెడివి

7 ఈ ధర్మలిపి వ్రాయించునాటికి రాజప్రాసాదమున రోజుకు మూడు జీవులు - ఒక జంతువు రెండుపక్షులు - మాత్రమే మాంసాహారముకొరకు చంపబడెడివి

8 ఈ జీవులు కూడ ప్రతిదినము వధింపబడుటలేదు

9 ఇకముందు ఇవికూడ చంపబడవు

రెండవ శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

ఇది వెడ [illegible] రాతి [illegible] 'A' [illegible] శిలపై (వ్రాయబడియున్నది)

1 [illegible] దేవ నం [illegible] య [illegible] విజితసి లాజినె ఎ చ అంతా అథా[చో]డ
[illegible] తి [illegible] గంబవంని లంపియో]

[illegible] లాతా] ఎ చ అమ్నినస[సామంత]లంజియోగన లాజినో
[illegible] [illegible]]వియయ [illegible] సె[లాజికెదు][వె] [చికిసా]

[illegible] చికిసాచ[illegible] (II) ఒపధాని[చ మునిసో] [illegible][చ]
[illegible] [illegible] సబ్బ [illegible] [హాలాపితా చ లోపాపి]

[illegible] [illegible] (III) [illegible] మెవ[మూలాని చ] ఫలాని[చ [illegible]] అత అత నథి[వా]
[illegible] [illegible] లోపా [illegible] చ [illegible] (IV) మగెసు లుఖాని లోపాపితాని ఉదు
[illegible]

[illegible] [illegible] [illegible] పటి భోగాయె [illegible]మునిసానాం[illegible]

రెండవ శిలాశాసనము

అనువాదము

1 దేవానాంప్రియ ప్రియదర్శి రాజ్యములో నెల్లెడలను వారి సమీపస్థులావలి రాజ్యములైన చోళ పాండ్య సతీకపుత్ర, తామ్రపర్ణి రాజ్యములలోను, అట్లు లనె యవన రాజైన అంతియోకుని అతని పొరుగు రాజులైనవారి రాజ్యముల లోను, రాజైన ప్రియదర్శి దేవానంప్రియుడు మనుష్యులకు పశువులకును రెండు విధములైన వైద్య సౌకర్యములు కల్పించెను

2 మనుష్యులకు పశువుల వైద్యమునకు కావలసిన ఓషధులు లేని ప్రదేశములందు వాటిని తెప్పించి, నాటించు ఏర్పాట్లు గావించెను

3 అదేవిధముగ, ఫలములు మూలికలు లేని ప్రదేశములందు వాటిని తెప్పించి నాటించు ప్రయత్నములు చేసెను

4 రహదారుల కిరువైపుల మార్గాయాసమును పోగొట్టుటకై వృక్షములు నాటించి, బావులు త్రవ్వించి మనుష్యులకు, పశువులకు సుఖము చేకూర్చెను

మూడవ శిలాశాసనము

(ప్రాకృత మూలము)

(A గండశిల తూర్పుముఖము కుడివైపు పైభాగము)

(ఇది మొదటి శిలాశాసనమునకు కుడిభాగమున వ్రాయబడియున్నది)

1 (I) [దేవానంపియె] పియ[దసి] లాజ హేవం ఆహా[।*] (II) దువాదస వసా
భిసితేన[మె]ఇయం ఆనపయితె

2 (III) [సవత] విజితె మమ యుతా లాజూకె పాదెసికె [చ] పంచసు పంచసు వ
సెసు అనుసంయానం నిఖమంతు


3 ఏతాయె అఠాయ ఇ[మా]యె ధమ్మానుసథియె అథా అంనాయెపి
కంమనె[।*] (IV) సాధు మాతాపితుసు సుసూసా[।*]

4 (V) మితసంథుత నాతికానం చ సమన బమ్హనానం చ సాధు దానె[।*]
(VI) పానానం అనాలంభె సాధు [।*] (VII) అపవియ యతా[అ]ప
భండత[ా]

5 సాధు[।] (VIII) పలిసా పి చ గణనసి యుతాని అనపయిసంతి హేతుతె చ
వియంజనతె చ[।*][1]

---

1 ఈ పంక్తి [illegible] అనువాదమును [illegible] చేయుచున్నాము [illegible]



మొదటి లఘుశిలాశాసనము (F గండశిలపై చెక్కబడియున్నది)

మూడవ శిలాశాసనము

అనువాదము

1 రాజు ప్రియదర్శి దేవానాంప్రియుడిట్లు పల్కెను

2 రాజ్యాభిషిక్తుడనైన పన్నెండు వత్సరముల తర్వాత ఆజ్ఞల నిచ్చితిని

3 నా రాజ్యమంతటను రాజోద్యోగులైన రజ్జుకులు ప్రాదేశికులు ప్రతి అయిదు సంవత్సరముల కొకసారి తమ పాలిత ప్రాంతమంతయు ధర్మ ప్రచారణార్థము తిరుగవలయును

4 మాతాపితరు లాజ్ఞానురక్తులైనవారు కడు ధన్యుడు

5 స్నేహితులకు, పరిచితులకు బంధువులకు, శ్రమణులకు బ్రాహ్మణులకు తన ధనము దానమొనర్చుటవలన పుణ్యము కలుగును

6 అహింసవలన లేక పశువధనిషేధమువలనకూడ పుణ్యము గల్గును

7 మితిమీరి వెచ్చించకుండుట ఎక్కువగ సంపదను కూడబెట్టకుండుటకూడ పుణ్యప్రదమే

8 మంత్రిమండలి రాజోద్యోగులందరును నేను చెప్పిన పై నిబంధనలను మహో వాక్యాయకర్మల ఆచరించునట్లు ఆజ్ఞాపింపవలెను

ఆరవ శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

(ఇదికూడ A గండశిలపై తూర్పుముఖమున మూడవ అనుశాసనమునకు క్రిందుగా చెక్కబడియున్నది)

1 (I) [దేవానంపియె] పియదస లాజా హేవం ఆహా [।*] (II) [అతికంతం అంతలం] నొహూతపులువె సవం కాలం అఠకంమె వ పటివెదనా[వా] [।*] (III) సె మమయా హేవంకటె [।*] (IV) [సవం] కాలం

2 [అదమానస మె] ఓలోధనసి [గభాగాలసి] [వ] చసి వినితసి ఉయ్యానసి సవతా పటివెద[కా] అ [ఠం] జ [నస] పటి [వె] దయంతు మె [।*] (V) సవతా చ [జనస] అ [ఠం]

3 [కరామి హకం] [।*] (VI) [యం] పి [చ కిఛి ము] ఖతె ఆ[నప] యామి హకం దా[ప]కం వా సావకం వా [ఎ] వా పునా మహామాతేహి అతి యాయికె ఆలోపితె హోతి తాయె అఠాయె

4 [వివాదె] నిఝతి [వ]సంతం పాలిసాయె[అనంతలి] యెనా[ప]టి వెదత వియెమెతె మె [సవతా] సవం కాలం [।*] (VII) హేవం ఆనపయితె మమయా [।*] (VIII) నథిహి మె తోసె ఉఠానస

5 అథ స[ం]తి[లనాయ చ] [।*] (IX) కటవియ మతె[హి మె సవలోకహితె] [।*] (X) [తస] చ పునయెస మూలె ఉఠానె అ[థ] సంతిలనా చ [।*] (XI) నథిహి కమ్మతలె సవలోకహితెన [।*] (XII) అంచకిఛి

6 పలకమామి హకం కిం భూతానం అనణియె యెహం హిదె చ కానిసుఖాపయామి పలతా చ స్వగం [అ] లాధయంతు [।*] (XIII) సె ఎతాయె[1] అఠాయ [మ్మలి] [పి] లిఖితా చిలఠితిక హోతు

7 తథా చ మె పుత-నతాలె పలకమ్మంతు సవలోక హితాయె [।*] (XIV) దుకలె చు ఖో ఇయం అమ్న [త్ర] అగెనా పలకమెనా [।*]

---

1 'అఠాయె' అనుమాట లుప్తమైనది

ఆరవ శిలాశాసనము

అనువాదము

1 రాజు ప్రియదర్శి దేవానాం ప్రియుడీ విధముగ పల్కెను

2 ఇతఃపూర్వము రాజకార్యములను చేయుట, రాజునకు ఆయాయి విషయములు ఎల్ల వేళలందు తెల్పుట ఉండెడిదికాదు

3 అందుకొరకై నేనీ నిబంధనము చేయుచున్నాను

4 ఇకమీదట నేను భోజనముచేయునప్పుడు అంతఃపురమందున్నను శయ్యాగృహమునందున్నను, వాహ్యాళికి వెళ్ళినప్పుడును వాహనములలో పయనించునప్పుడును, చైత్ర యాత్రలోనున్నప్పుడు కూడ ఈ యా వేళయను నియమము లేక ప్రజలయొక్క అవసరములను దూతలు నాకు వినిపింపవలయును

5 నేను ప్రజల కార్యములను అన్ని వేళల అన్ని ప్రదేశములందు చూచుచున్నాను

6 నేను స్వయముగా ఏ దానముగాని ఆజ్ఞలనుగాని చేసినప్పుడు, మహామాత్రులు అత్యవసర కార్యములను చక్కబెట్టవలసినప్పుడు, ఆ కార్యాచరణలో మంత్రి మండలిలో భేదాభిప్రాయము లేర్పడినప్పుడు ఆయా విషయములను వెంటనే (నేనెచటనున్నను ఎట్టి పరిస్థితిలోనున్నను) నాకు నివేదించవలెను

7 ఇది నా ఆజ్ఞ

8 రాజకార్యముల నిర్వహణలో నేనెప్పుడూ ఉదాసీనత వహించలేదు

9 సర్వమానవుల సంక్షేమమే నా విధి

10 దీనికి దీక్షతో సత్వర కార్యనిర్వహణ మత్యవసరము

11 మానవ సంక్షేమముకన్న మించిన విధి నాకింకొకటి లేదు

12 నా ప్రయత్నములన్నియు, సర్వజీవరాసులకు సుఖమొనగూర్చి తద్వారా వారి హితావరములను కూర్చి నా ఋణము తీర్చ ప్రయత్నించుచున్నాను

13 ఆ ఆశయముతోనే నేను శిలలపై ఈ ధర్మలిపులను చెక్కించుచున్నాను అనుశాసనములు ఆచంద్రార్కము స్థిరముగ నుండి సర్వాంశజులైన నా కుమారులను, మనుమలను ప్రజాశ్రేయస్సునకై పాటుపడునట్లు ఉత్తేజపరుప గలవని నా నమ్మిక

14 ఈ ఆశయసిద్ధి కష్టతరమైనది

[శిలాశాసనములు 11, 5, 7, 'A-1' ('A' గండశిల ఉత్తరపుముఖము) పై చెక్కబడియున్నవి]

పదునొకొండవ శిలాశాసనము

(ప్రాకృత మూలము)

1 (I) దేవాన[ం]పియె హేవం ఆహా [।*] (II) నథి ఏదిసె దానే అదిసె ధమ్మ
దానె ధమ్మసంథవే


2 ధమ్మ విభాగె ధమ్మసంబంధే [।*] (III) త[తి] ఏస దాస భ[టక]సి సమ్యా
పటిపతి మాతాపితు సుసూస

3 మిత సం[థు]త నాటికానం సమన బమ్హనాన[ం] దా[నె] పానానం అనా
లంభె [।*] (IV) ఏస వతవియె పితినా పి

4 [పు]తేన పి భా[తి]నా పి సువామికెన [వ]ప మితసంథుతేన పి అవట పటివెసియేనా
[పి] ఇయం సాధు ఇయం కటవియె [।*]

5 (V) సె తథా కలంతు హిదలోకె చ కం ఆల[ధె హో]తి పాలతె చ అనంతం
పుఞం పసవతి తేన ధమ్మదా

6 నెనా [।*]



పదునొకొండవ శిలాశాసనము ('A' గండశిల ఉత్తరముఖముపై చెక్కబడియున్నది)

పదునొకొండవ శిలాశాసనము

అనువాదము

1 దేవానాంప్రియుడీ విధముగ చెప్పెను

2 ధర్మమునకు మించిన దానములేదు ధర్మముద్వారా ఏర్పడిన సంయోగమును, ధర్మాధర్మ విచక్షణ, ధర్మమువలన నేర్పడిన బంధుత్వమునకు మించినవి లేవు

3 సేవకులను బానిసలను కరుణతో చూచుట మాతాపితృలకు శుశ్రూషచేయుట బంధువులకు, స్నేహితులకు, బ్రాహ్మణులకు, శ్రమణులకు దానములు చేయుటయే ధర్మము

4 ఈ ధర్మమాచరించువానికి తండ్రిగాని, కొడుకుగాని, అన్నగాని స్వామిగాని ఇరుగుపొరుగువారుగాని అతడు చేయునది పుణ్యమని, చేయదగినదనియు చెప్పవలెను

5 ఈ కార్యాచరణములవలన ఆనందమును ఇహలోక సౌఖ్యమునుపొంది పుణ్యాత్ములై ధర్మదానముతో పరలోక సౌఖ్యమునుగూడ పొందుదురు

ధౌళి శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

'A-I ... చెక్కబడినది)

1 (I ... లాజా హేవం అ[హా] [।*] (II) కయానెదు ... (III) ... అగిశాల ... సెదు కలంకతిక[।*] (IV) సె మమయా ... [*] (V) [ద]మసువ[ద]న ... [వలంచ తెహా ...] ... మె

... (VI) యె ... ఇ[వా] ... కచ్ఛతి [।*] (VII) సా సెహా నామ ను ... [।*] (VIII) సె ... అంతలం నౌవాతవ్య[లు] తె[ధ]మ్మ ... [నామ] [।*]

(IX) ... ధమ్మ మహామాతా నామకట [।*] (X) ... ధమ్మనిఖాపాయె చ ధమ్మవధియా హిత[సుఖా] ... గంధా[రా]నం ...

4 ... [।*] (XI) ... ధమ్మ[యు]తా నం అపలిగోధాయె ... [।*] (XII) ... విధానాయె

5 ... మొఖయె చ ... [వ] [తి] ... [వా] ... [।*] (XIII) ... వ [న] ... చ]

6 ... నియామిత[।*] (XIV) యె ... ధమ్మనిఖ ... ధమ్మ ... [వా] ... మా[తా] [।*] (XV) ... యె ... యె

7 ... [।*]

ఐదవ శిలానుశాసనము

అనువాదము

1 దేవానాంప్రియ ప్రియదర్శి మరియు నిట్లు వివరించెను

2 ఇతరుల కెల్లప్పుడు మంచిచేయుట కష్టము

3 పరోపకార కార్యము లారంభించి చేయువారు కష్టసాధ్యమైనను దాని యందు కృతకృత్యులౌదురు

4 నావలన ఎన్నియో సత్కార్యములు చేయబడినవి

5 నా తర్వాత నా కుమారులు, మనుమలు, వారి సంతతి కల్పాంతమువరకు కూడా నా మార్గమునే అనుసరించునో వారి పుణ్య మభివృద్ధిచెందును

6 అట్లుగాక ఇందుకు భిన్నముగ ప్రవర్తించినచో పాపమును పొందుదురు

7 పాపకార్యములాచరించుట చాల సులభము

8 ఇది పూర్వము ఎచ్చటను ధర్మమహామాత్రులనబడు రాజోద్యోగులు లేరు

9 అందుకొరకే నా అభిషేకానంతరము పదమూడు సంవత్సరముల తర్వాత ధర్మ మహామాత్రులను ఉద్యోగులను నేనే నియమించితిని

10 ఈ ఉద్యోగుల ముఖ్యవిధి వివిధ మతానుయాయులలో ధర్మ ప్రబోధము, ధర్మ నిర్వాహణ, ధర్మ చింతన, కుల సంరక్షణాదులు నా రాజ్యములోనే గాక పొరుగునవున్న యవన, కాంభోజ, గంధార రాజ్యములలో నివసించు రాష్ట్రిక పైత్ర్యాణికాది జనులలోకూడ తమ విధులను నిర్వర్తించవలెనని నా ఆదేశము

11 వీరు రాజోద్యోగులు ఆర్యులు బ్రాహ్మణులు పాలకులు మొదలగువారి యోగ క్షేమములు చూచుటేగాక దీనులు, అనాథులు, వృద్ధులైన ధర్మా ధర్మ నిర్ణయము చేయువారి బాధలనుకూడ నివారింప పాటుబడెదరు

12 వీరు శిక్షల ననుభవించు ఖైదీల సంసారములకు వలయు ధనమును పంచి పెట్టుట ఇతరుల ప్రోద్బలము వలన నేరములను చేసి శిక్షననుభవించువారికి విముక్తి గల్గించుట వయోవృద్ధులకు వలయు సహాయముకూడ చేయు చుండుట మొదలగు పనులను చేయవలయును

13 ఈ ఉద్యోగులు నా రాజధాని (పాటలీపుత్రము)లోను, నా తోబుట్టువుల, బంధువుల గృహములలోను కూడ ఈ విధులు నిర్వహింతురు

14 ఈ ధర్మమహామాత్రులు నా సువిశాల రాజ్యములోనెల్లెడల ధర్మనిరతుల స్థితి గతులను విచారించెదరు ధర్మచింతన, ధర్మనిష్ఠ, దాతృత్వాది గుణము లను ప్రజలలో గుర్తించుట వీరి విధులలో నొకటి

15 ఈ ధర్మశాసనము ఆచంద్రార్కముగ నుండగలదని, నా సంతతివారు నా కోరికల మేరకు నడచుకొనగల్గుటకై నేను దీనిని రాతిమీద చెక్కించితిని

సప్తమ శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

(గండశిల పై భాగమున కుడిచివర చెక్కబడినది)

1 (I) దెవానంపియె పియదశి లాజ సవత ఇచ్ఛతి

2 సవె పాసండ వసెయు [।*] (II) సవెహి తె సయమం భావసుధి చ

3 ఇచ్ఛంతి [।*] (III) జనెచు ఉచ్చా ఉచ్ఛ ఛందె ఉచ్ఛమంగలె [।*] (IV) తె సవం ఎకదెశం

4 పి కచ్ఛంతి [।*] (V) విపులె పి చు దానె అసవథి సయమె భావసుధి కిటనట చ

5 దిఢ భతితా చ నీచ బాఢం[।*]

సప్తమ శిలాశాసనము

అనువాదము

1 రాజా దేవానాంప్రియ ప్రియదర్శి సర్వమతానుయాయులు తన రాజ్యములో సుఖముగ జీవించవలెనని కోరుచున్నాడు

2 వారు కూడ శమ దమాదులు గల్గి భావశుద్ధిని కోరెడువారె

3 కాని ప్రజలలో తరతమ భేదములుండును

4 కొందరు తమ విధులను పూర్తిగ నిర్వర్తించెదరు కొందరు అసంపూర్తిగ నిర్వహించెదరు, మరికొందరు మధ్యలోనే పరిత్యజించెదరు

5 ఎంతటివారైనను ఇంద్రియ నిగ్రహము, భావశుద్ధి భక్తితత్పరత, లేక చేసిన కార్యములు నిష్ఫలము అగును

శిలానుశాసనములు 4, 8, 10

('B' గండశిలపై కుడిభాగమున చెక్కబడియున్నది)

నాల్గవ శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

1 (I) [అతి]కం[తం] అ[ం]తలం బహూని [వసస]తాని వఢితె వా

2 [పానాలంభె] విహిసా చ భూతానం నాతినం [అ]సంపటి పతి

3 సమన బంభనానం అ[సంపటిపతి] [|*] (II) సె [అజ] దెవానంపియస

4 పియదసినె లాజినె ధమ్మచలనేన భెలిఘోసె అహో ధమ్మ ఘోసె [|*]

5 (III) విమాన దసనా చ హథీని అగికంధాని అంనాని చ దివియాని లూపాని

6 దసయితు జనస ఆదిసె బహూహి వసస తెహి నో హుత పులువె తాదిసె

7 అజా వఢితె దెవానంపియస పియదసినె లాజినె ధమ్మ అను సథియా

8 అనాలంభె పానానం అవి[హి] సా భూతానం నాతినం [సంపటి] పతి సమన బంభనానం

9 సంపటిపతి మాతాపితు సుసూసా వుధ సుసూసా [|*] (IV) ఎస అంనెచ బహు విధె ధమ్మ చలనె వఢితె


10 వఢయిసతి చెవ చ దెవానం పియ పియదసి లాజ ఇమం ధమ్మ చలనం [|*] (V) పుతా [చకం] న తలెచ [పా] నాతికా చ

11 దెవానం పియస పియదసినె లాజినె వఢ యిసంతి ఎవ ధమ్మచలనం [ఇమం] అవ [కపం] ధమ్మసి సీలసి చ చిఠితు

12 ధమ్మం అనుసాసిసంతి [|*] (VI) ఎస హి సెఠె కమ్మం ధమ్మానుసాసన [|*] (VII) ధమ్మ చలనేపి చ నో హోతి అసీలస [|*] (VIII) సె ఇమస అథస

13 వఢి అహీని చ సాధు [|*] (IX) ఎతాయె ఇయం లిఖితె ఇమస అథస వఢియు యుంజంతు హీని చ మా అలోచ యిసు [|*] (X) దువాడస వసా

14 భిసితెన దెవానం పియెన పియదసిన లాజిన ఇయం లిఖితె [|*]



నాల్గవ ఎనిమిదవ పదవ శిలాశాసనములు (B గండశిలపై ఉపరిభాగమున చెక్కబడియున్నవి)

నాల్గవ శిలానుశాసనము

అనువాదము

1 ఇంతకు పూర్వము వందలాది సంవత్సరములనుండి మారణహోమములు జంతు హింస బంధువుల, శ్రమణుల బ్రాహ్మణుల నిరాదరణ ఎక్కువగా యుండెడిది

2 ఇప్పుడు దేవానాంప్రియ ప్రియదర్శి ధర్మానుష్ఠాన ఫలితముగ భేరీఘోషలు ధర్మఘోషలుగ మారినవి

3 జీవులు, ప్రాణిహింసలు తగ్గిపోయి, పెద్దలయెడ, వృద్ధులయెడ శ్రమణులు బ్రాహ్మణులు తల్లిదండ్రులయెడ భక్తిశ్రద్ధలు ప్రియదర్శి ధర్మానుశాసనముల వలన తత్పూర్వము వందలాది సంవత్సరముల దైవరథ, గజ, అగ్ని, స్కంధాది దైవ చిహ్న దర్శనములకన్న మెండుగ వృద్ధిచెందినది

4 రాజు ప్రియదర్శి ధర్మాచరణములవలన ప్రజలలో ధర్మానురక్తి ప్రబలి ధర్మ వృద్ధిచెందుచున్నది

5 రాజు ప్రియదర్శి పుత్రులు పౌత్రులు, ధర్మానురక్తులై ఆకల్పాంతము ధర్మాచరణము చేయుచు ప్రజలకు ధర్మబోధ చేయుదురుగాక

6 ధర్మబోధను మించిన స్వధర్మము మరియొకటి లేదు

7 సత్శీలురు కానివారికి ధర్మాచరణ, బోధ సులభములుగావు

8 కాన ధర్మ విషయమున వది వృద్ధియగుటకు మాత్రమె కాక, క్షీణింపకుండుటకు కూడ పాటుపడవలెను

9 ఈ శాసనము ద్వివిధాశయములకై వ్రాయించబడినది (1) ధర్మాచరణము (2) ధర్మగ్లాని నిరోధము

10 ఈ శాసనము దేవానంప్రియ ప్రియదర్శి అభిషేచనమై 12 సంవత్సరముల తర్వాత వేయించబడినది

ఎనిమిదవ శిలాశాసనము

(ప్రాకృత మూలము)

('B' గండశిల మధ్యమందు చెక్కబడియున్నది)

1 (I) అతికంతం అంతలం దేవానంపియా విహాలయాతం నామనిఖమిసు [।] (II) హేతమిగవియా అంనాని చ హేదిసాని అభిలమని

2 [హేవాను] [।] (III) సె దేవానంపియె పియదసి లాజా దసవసాభిసితే సంతం నిఖమిథ [సంబోధి] [।] (IV) తేన త ధమ్మయాతా [।] (V) హేత ఇయం హోతి

3 సమన బంహనానం దసనే దానే చ వుధానం దసనే హిలంన పటివిధానే చ జాన పదస జనసదసనె ధమ్మానుసథి

4 ధమ్మపలిపుచ్ఛ తదోపయా [।] (VI) ఎసభూయెలతిహోతి దేవానంపియస పియదసినె లాజినె [।] (VIII) భాగె అంనే [।]

ఎనిమిదవ శిలానుశాసనము

అనువాదము

1 ఇతఃపూర్వము దేవానాంప్రియ బిరుదాంకితులైన రాజులెల్లరు విహారయాత్రలలో వెళ్లెడివారు

2 ఆ యాత్రలలో వారు ఎక్కువగ మృగయా వినోదులగువారు

3 ఇప్పుడు ప్రియదర్శి దేవానాంప్రియుడు తన అభిషేచనానంతరము పది సంవత్సరములకు సంబోధిని దర్శించెను

4 తదాది ఈ ధర్మయాత్ర లారంభమైనవి

5 ఈ ధర్మయాత్రలో శ్రమణబ్రాహ్మణుల దర్శనము వారికి దానాదులొసంగుట వృద్ధులగు వారికి ధనసహాయము చేయుట పల్లెప్రాంతముల జానపదులను కలిసికొని వారితో ధర్మచర్చ జరిపి ధర్మనిరతులంచేయ ప్రయత్నించుట ముఖ్యకార్యములు

6 ఈ కార్యాచరణము ప్రియదర్శిరాజుకు ఎక్కువ సంతోషము

7 తదితరములన్నియు అతనికి సంమోదకరములు కావు

ఏదియవ శిలానుశాసనము

(B' గండశిల క్రింది భాగమున చెక్కబడినది)

1 (I) దేవానంపియే పియదసి లాజ యతో వా తతో వా మహాత్తవవాం మనతి
ఏకం [illegible] రాజానో ఆయతి యా చ ఇనే ధమ్మానుసాసనం

2 [illegible] తు నో ధంమయుతం చ అనువిధియతు [॥] [।*] (II) దేవానంపియే
దేవానంపియే పియదసి లాజ యతో వా తతో వా ఇచ్ఛతి [।*]

3 (III) యం చ కిఛి పేకంతి దేవానంపియ పియదసి లాజ సవంతం వలతి తా
[దేవా] కిం తి అ[illegible] పరిసవే ఏంయాతి

4 తి [।*] (IV) ఏ చు పరిసవే ఏ అపునె [।*] (V) దుకర [చు ఖో] ఏన
కే వగెనా ఉ[illegible] అంనత అగెన పలకమెనా

5 సవం పలితిజితు [।*] (VI) హెక చు ఖో ఉసటెన ఏవదుకర [।*]

పదియవ శిలాశాసనము

అనువాదము

1 రాజు దేవానంప్రియ ప్రియదర్శి తన ప్రజలు భవిష్యద్వర్తమానములలో ధర్మబద్ధులై తాను బోధించిన ధర్మములను తప్పక ఆచరించుటచే తన మహాపరకీర్తి ప్రతిష్ఠలకన్న మిన్నయని భావించెడివాడు

2 ఈ విషయమునందే దేవానాంప్రియ ప్రియదర్శి కీర్తికాముడు

3 దేవానంప్రియ ప్రియదర్శి రాజు తాను ప్రజలకు శాశ్వతమైన ఆనందమును కూర్చుటకై పరమావధిగ వర్తించెడి వాడు

4 తద్భిన్న కార్యములన్నియు పాపభూయిష్ఠములై

5 ఈ పాప కార్యాచరణమువలన పేదలకు ధనికులకుగూడ ఆనందము చేకూరదు గాన తద్భిన్నముగ ప్రవర్తించుటకు కష్టపడవలెను

6 వీరిలో ధనికులకు ఇది కష్టతరము

పదమూడవ శిలాశాసనము

(ప్రాకృత మూలము)

(B-I ఖండశిలపైన మరియు C ఖండశిలపైన చెక్కబడియున్నది)

1 (I) [illegible] దేవానంపియస పియదసినె

2 [illegible] [।*] (II) [illegible]

3 [illegible]

4 [illegible] [।*] (III) [illegible]

5 [illegible] [।*]

6 (IV) [illegible] దేవానంపియస [illegible] [।*] (V) [illegible]

7 [illegible]

8 [illegible] [।*] (VI) [illegible]

9 [illegible]

10 [illegible]

11 [illegible]

12 [illegible] [।*] (VII) [illegible]


13 [illegible] [।*] (VIII) [illegible]

14 [illegible] దేవానంపియస [।*] (IX) [illegible]

15 [illegible] [।*] (X) [illegible]

16 [illegible] [।*] (XI) [illegible]

17 [illegible] దేవానంపియస [।*] (XII) [illegible]



పదమూడవ శిలాశాసనము ('B-1' గండశిలపైనను మరియు 'C' గండశిలపైన చెక్కబడియున్నది)

18 యం నతిరు భమితవె [।*] (XIII) ఆ ఎ చ అటవి దెవానం పియస విజితసి
వోతి తం ఎ అనునయతి అనునిఝపయ

19 తి [।*] (XIV) అను తాపె ఎ చ పభావె దెవానంపియస ఉచతి తెసం కితి
అవతపె యునాపిచ హంనె

20 యు [।*] (XV) ఇచ్ఛతి హి దెవానంపియె సవభూతానం అఛతి సయమం
సామచలి

21 యం మాదవం [।*] (XVI) ఇయం చు ముఖ్యముతె విజయె దెవానంపియస ఎధం

22 మవిజయె [।*] (XVII) సెమున లధె దెవానంపియ సహిద [వా] తాఛపవె
మూచ అంతెసు అసుయో

23 జనసతెసు అంతియోకె నామ యొనలాజ పలంచతెనా అంతియొకెన చతాలి లాజానె

24 తులమాయె నామ అంతెకిని నామ

25 మకా నామ అలికసుదలె నామ నితియం చోడ పాండియా అ తంబపంనియ [।*]
(XVIII) హెమెవహిద

26 లాజ విసవసి యోన కంబోచెసు నాభక నాభపంతిసు భోజ పితినికెసు అంధ
పాలదెసు

27 సవత దెవానంపియస ధమ్మానుసథి అనువతంతి [।*] (XIX) అత ఎ దూతా
దెవానం పియస నాయంతి

28 తెపి సుతు దెవానంపియస ధమ్మవుతం విధనం ధమ్మానుసథి

29 ధమ్మం అనువిధీయసంతి అనువిధీయసంతి చెవ [।*] (XX) సెలధె ఎతకెన హోతి

(ఈ క్రింది 30-36 పంక్తులు 'C'
గండశిలపై చెక్కబడినవి)

30 సవత విజయె సవధి పున విజయె ఎతిలసె సె [।*] (XXI) లధా సాపితి హోతి
ధమ్మవిజ

31 యసి [।*] (XXII) లహుకా చు ఖో సా పితి [।*] (XXIII) పలతి కమ్మెవ
మహాఫలమం నతి దెవానం

32 పియె [।*] (XXIV) ఎతాయె చ అథాయె ఇయం ధమ్మలిపి లిఖితా కిత పుత
పపో తా మె

33 అం పం పవం విజయం మావి తెతవియం మంనిసు సయకసి యెవ విజయసి

34 ఖంతి చ లహుదండతం చ లొచయంతు తమ్మెవచ విజయం మంనంతు ఎధం

35 మవిజయె [।*] (XXV) సెహి హిదలోకిక పాలలోకికె [।*] (XXVI)
యావచ కానిలతివోతు

36 అధంమలతి [।*] (XXVII) సాహి హిదలోకిక పాలలోకికా [।*]

పదమూడవ శిలానుశాసనము

అనువాదము

1 దేవానాంప్రియ ప్రియదర్శి అభిషేకానంతరము ఎనిమిది సంవత్సరములకు కళింగరాజ్యము జయించెను

2 ఈ కళింగయుద్ధమున లక్షలాది పశువులు, మనుష్యులు ఖైదీలుగా గొనిపోబడిరి లక్షకుపైగా సైన్యము యుద్ధమున మరణింపగా మిగిలినవారు ఇతర విధముగ నశించిరి

3 ఈ మారణహోమానంతరము కళింగము జయింపబడినది దేవానాంప్రియుడు తదనంతరము ధర్మచింతన, బోధ, ధర్మశిక్షాప కళింగ ప్రజలలో కలిగింప పూనుకొనెను

4 కళింగయుద్ధమున జరిగిన ప్రాణనష్టమే దేవానాంప్రియుని మనస్సు మారుటకు కారణము

5 యుద్ధములు, తత్కారణముగ సంభవించు మారణహోమములు దుఃఖము జన సంక్షోభము చెరపట్టబడినవారి ఆర్తనాదములనిన దేవానాంప్రియుని కయిష్టమేర్పడినది

6 ఇంతకన్న దుఃఖ భూయిష్టమైనది జయించిన రాజ్యములలో నివసించు పుణ్యాత్ములకు పెద్దలయెడ తల్లిదండ్రులయెడ భక్తిప్రపత్తులు కల్గినవారికి, స్నేహితులయందు గౌరవాభిమానములు, భటులయందు దాసులయందు ఆదరమున్న పుణ్యాత్ములకు, ఇతర మతావలంబులైన బ్రాహ్మణ శ్రమణులకు కల్గిన గ్లానియని దేవానాంప్రియు డభిప్రాయపడెను

7 ఇట్టి ఆపద తమకు రాకపోయినను తమ బంధువులకు మిత్రులకు, వాటిల్లినను అది తమకు కలిగినట్లే భావించెదరు


8 యుద్ధములో ఈ కష్టములు భేదములేక ఎల్లరు అనుభవించెదరు గాన యుద్ధమనిన దేవానాంప్రియునకు విముఖత కల్గినది

9 యవన రాజ్యములో తప్ప బ్రాహ్మణులు, శ్రమణులులేని రాజ్యములు లేవు

10 ఏదో ఒక మతమును అనుసరించని జనముండు దేశమేలేదు

11 కాన కళింగయుద్ధములో చనిపోయిన, బందీలైనవారికి కల్గిన బాధలకు శతాంశము, సహస్రాంశము ఉపశమనము కలిగింపవలయునని దేవానాంప్రియుడు మిగుల పాటుపడుచున్నాడు

12 ఇప్పుడు దేవానాంప్రియుడు తనకెవరైన అప్రియ మొనరించిన, వీలైనచో శక్యంబగ, క్షమింపదలచును



పదమూఁడవ శిలాశాసనము (కుడివాతి భాగము) (C గండశిలపై చెక్కబడియున్నది)

13 తన రాజ్యములో నివసించు అటవికులనుకూడ శిక్షింపక ఆదరించి మంచిమార్గమున నడుచుట కుపదేశములు దేవానాంప్రియుడు చేయును

14 దేవానాంప్రియుడు పశ్చాత్తప్తుడైనను పెద్దవారిని శిక్షించుటకు తనకు శక్తి కలదనియు కాని వారిని చెడుమార్గమునుండి తప్పించుటకే నేరస్థులైనను వారిని చంపుటలేదనియు తెలియపరచెను

15 దేవానంప్రియుడట్టి వారియెడ క్షమ కలిగి, వారిని సన్మార్గవర్తనులుగ చేయుటకు తగిన దండోపాయము నుపయోగించి మంచి ప్రవర్తకులుగ పరివర్తితులను చేయుటయే రాజు అభిమతము

16 కాని ధర్మ విజయమే అత్యున్నతమైనదని దేవానాంప్రియుడు భావించుచున్నాడు

17 అటువంటి ధర్మ విజయములు దేవానాంప్రియుడు తన రాజ్యములోనే కాక శతయోజనముల కావలనున్న యవన రాజైన అంతియోకుని, అతని దేశముల కావలపాలించు రాజ్యాధినేతలైన తులమాయ, అంతికిని మకా, అలిక సుందరుల రాజ్యములలోను, దక్షిణమున తామ్రపర్ణి పర్యంతముగల చోళ పాండ్యాది రాజ్యములలోని ప్రజలలోను గూడ ఈ ధర్మ విజయ ప్రశస్తిని తెలిపెను

18 ఆదేశీయుని స్వరాష్ట్రములోని, యవన కాంభోజ నాభక నాభపంక్తుల దేశములలోను, భోజ పైత్ర్యాణిక ఆంధ్ర, పాళిందాది రాజ్యములలోగూడ ప్రజలు ధర్మ మార్గానువర్తులై, దేవానంప్రియుని ఆదేశములను పాటించుచుండిరి

19 దేవానాంప్రియుని దూతలు ప్రవేశించని రాజ్యములలోగూడ ప్రజలు ధర్మ సూత్రములు విని, పాటించుచున్నారట

20 కాన ధర్మ విజయమున, జయించినవారు, పరాజితులు ఇరువురు కూడ సంతుష్టులుగ నుందురు

21 ధర్మ విజయమున ఇరుతరుల వారికి గూడ తృప్తి చేకూరుచున్నది

22 కాని ఆ తృప్తి అంత ప్రశస్తము కాదు

23 ప్రజలకు లభించు పారలౌకిక సుఖమే ప్రశస్తమని దేవానాంప్రియుని అభిప్రాయము

24 ఏతత్కారణమునకే దేవానాంప్రియుడు శిలపై ఈ ధర్మానుశాసనములు చెక్కించి తన తదనంతరము తన పుత్ర పౌత్రులు రాజ్య విస్తరణ కాంక్షలేకుండ శాంతికాముకులై యుద్ధము అనివార్యమైనచో పరాజితులయెడ క్షమ దయానత, సౌశీల్యము మొదలగు సుగుణములను ప్రదర్శించి, తగుమాత్రపు దండన విధించుట మొదలగువాటితోగూడిన ధర్మవిజయమే నిజమైన విజయమని తెలియజేసెను

25 అట్టి విజయమే ఎల్లరకు, ఇహపర సౌఖ్యమును కల్గించును

26 ధర్మమువలనకలుగు ఆనందమె నిత్యమైనది

27 ఏలనన అది ఇహపరసౌఖ్యములకు మూలాధారము

పండ్రెండవ శిలానుశాసనము

(ప్రాకృత మూలము)

('D' గండశిలపై చెక్కబడియున్నది)

1 (I) దేవానంపియె పియదసి లాజా సవపాసండాని పవజితాని

2 [గహథాని వ పూజయతిదానె]న వివిధాయ చ పూజయా[।*] (II) నో చు తథా దానంవ

3 [పూజా]వ దేవానంపియె మంనతి అథ[కితిసాలవఢి] సియా సవపాసండానం [।*] (III) సాలవ

4 ఢి చు బహువిధా[।*] (IV) తస చు ఇయం మూలె అ వచగుతి కితి అత పాసండ పూజావ పల పాసండగలహా

5 [వా నో]సియా అపకలనసి లహుకావసియా తసితసి పకలనసి [।*] (V) పూజె తవియ వ చు పల పాసండా తేన తెన

6 ఆకాలెన [।*] (VI) హేవం కలంతం అతపాసండం బాఢం వఢయతి పల పాసండస పి చ ఉపకలెతి [।*] (VII) తదంనథా కలంత

7 అత ఛాపండ చ ఛనతి పలపాసండస పి చ అపకలెతి[।*] (VIII) ఎ హి కెచి అత పానండం వా గలహతి

8 సవ అతపాసండ భతియా వా కితి అతపాసండం దిపయెమ [తి] సె చ పున తథా కలంతం బాఢతలె ఉపహంతి అతపానండం [।*] (IX) సె సమ

9 వాయె [వా] సాధు కితి అంనం అనాస ధంమం సునెవు చ సుసూసెయు చ [।*] (X) హేవం హి దెవానంపియస ఇఛా కితి సవపాసండా

10 బహుసుతా చ కయానాగమా చ హువెయు తి[।*] (XI) యె చ తత తత పసంనా తె హి వతవియె [।*] (XII) దెవానంపియె నొ తథాదానం వా పూజ వా మంనతి

11 అథ కితి సాలవాఢి సియా సవ పాసండానం తి[।*] (XIII) బహుకా చ ఎతాయె అథాయె వియాపటా ధంమ మహామాతా ఇథిఝఖ మహామాతా

12 వచభూమికా చ అంనె చ నికాయ[।*] (XIV) ఇయం చు ఏతస ఫలె అతపాసంద వఢి చ హోతి ధంమస చ దీపనా తి [।*]



పన్నెండవ శిలాశాసనము (D గండశిలపై చెక్కబడియున్నది)

పండ్రెండవ శిలాశాసనము

అనువాదము

1 దేవానంప్రియ ప్రియదర్శిరాజు సర్వమతస్థులను స్వపరభేదములేక దాన ధర్మాదులతో గౌరవించును

2 కాని దేవానంప్రియుడు ఇట్లు తాను చేయు దానాది గౌరవముల కెక్కువ ప్రాధాన్య మివ్వక ధర్మవృద్ధికి, ఎల్లప్రజలలో ధర్మచింతనకు ప్రాధాన్యత నిచ్చును

3 ధర్మాంగముల వృద్ధికి మార్గములు పెక్కులు

4 ఇందుకు అవసరానవసరములను గుర్తించి స్వమతమునందత్యంత అభిమానము పరమతములను దూషించని మితభాషిత్వము ముఖ్యము

5 ఎల్లవేళల పరమతస్థులయెడ అభిమానము చూపుట అత్యవసరము

6 ఇట్లు నడచుటవలన స్వమతమున కాదరాభిమానములు పెంపొందింపచేయుటకు పరమత పోషణకు కూడ వీలుకలుగగలదు

7 తద్భిన్న వర్తనము స్వమతనాశనమునకు కారణభూతమగును

8 ఎవ్వరైన తన మతమె శ్రేష్ఠమైనదనియు, అందువలన నానామతము నవలంబించినదనియు పల్కుచు పరమత దూషణము చేయునో వాడు తన మతము యొక్క పతనమునకే కారణభూతుడగును

9 మాటలలో సంయమము వలన ఒకరిమీద మరొకరికి గౌరవాభిమానములు పెరిగి ధర్మచింతనకు దోహదమొనర్చును

10 అందుచేతనె దేవానంప్రియుడు అందరిని ఎల్లమతముల మూలసూత్రములను గ్రహించి జ్ఞానోపార్జన చేయవలయునని కోరును

11 ఇందుమూలమున సర్వమతానువర్తులకు తెలియచేయునదేమనగా ।

12 దేవానాంప్రియుడు ప్రజలుచేయు దానధర్మములకు, గౌరవములకు ప్రాధాన్యతనీయక ధర్మవ్యాప్తికి, ధర్మచింతనకు ప్రాముఖ్యమొసగును

13 ఈ కార్యసిద్ధికై రాజోద్యోగులు ముఖ్యముగ ధార్మికవిషయముల పలుకుటకు మహామాత్రులు అంతఃపుర విషయముల పర్యవేక్షించుటకు మహామాత్రులు భూమికులు మొదలైనవారు నియోగింపబడిరి

14 వారివలన నేను ఆశించునది ధర్మపరిరక్షణ మతానురక్తి ప్రచారము

తొమ్మిదవ శిలాశాసనము

(ప్రాకృత మూలము)

('E' గండశిలపైని చెక్కబడినది)

1 (I) దేవానంపియె పియదసి లాజా హెవం ఆహా [|*] (II) జనె ఉచావుచం
2 మంగలం కలేతి ఆబాధసి వివాహసి ఆవాహసి పజోపదాయె [|*] (III) ఎతాయె
3 అంనాయె చ హేదిసాయె జనె బహు మంగలం కలంతి [|*] (IV) హెతా చు
అంబక జనికా బహు చ బహువిధం చ

4 ఖుదా చ నిలథియం చ మంగలం కలంతి [|*] (V) సె కటవియె చెవ ఖో
మంగలె [|*] (VI) అపఫలె చు ఖో ఏసె [|*] (VII) ఇయం చు ఖో

5 మహాఫలె ఏ ధంమమంగలె [|*] (VIII) హెతా ఇయం దాసభటకసి సంయా
పటిపతి గులునాం అపచితి పానానాం సయమె

6 సమన బంభనానం దానె [|*] (IX) ఎస అంనె చ హెదిసె ధంమ మంగలె నామ
[|*] (X) సె వతవియె పితినా పి పుతెన


7 పి భాతినా పి సువమికెన పి మితసంథుతెన పి ఆవ పటివెసియెన పి [|*] (XI) ఇయం
సాధు [|*] (XII) ఇయం కటవియె మంగలె ఆవ

8 తసా అఠస నివుతియా నివుతసి వా పున ఇమం కఛామి [|*] (XIII) ఎ హి ఇతలె
మంగలె సంసయికె సె [|*] (XIV) సియా [వాతం]

9 అతా నివతయెయా సియా సె నొ [|*] (XV) హిదలొకికె చెవ సె [|*] (XVI)
ఇయం పున ధంమ మంగలె అకాలికె [|*] (XVII) హంచె ఎ తం

10 అఠం నొ నివటయతి హిద అథ పలత అనంతం పుంనం పసవతి [|*] (XVIII)
హంచె పున తం అథం నివతెతి హిద తతొ

11 [ఉభొ] లధె హోతి హిద చ సె అఠె పలత చ అనంతం పుంనం పసవతి తెన
ధంమ మంగలెనా [|*]



తొమ్మిదవ శిలాశాసనము (E గండశిలపై చెక్కబడియున్నది)

బౌద్ధ పాళిగ్రంథములు అశోకుని రాజ్యాభిషేచనము బుద్ధుని మరణానంతరము 218 సంవత్సరములకు జరిగెనని తెల్పుచున్నవి అశోకుని శాసనములలో ముఖ్యములైనవి అతని 12 13, 14వ రాజ్యసంవత్సరములందు చెక్కింపబడినవి అందు అతని సమకాలీనులైన గ్రీకురాజులు అంతియోక తులమయ, అంతికిని, మాగల పేర్లు ప్రస్తావింపబడినవి ఇందు అంతియోకసు, పశ్చిమాసియా సిరియాలను క్రీ పూ 261—44 లలో పాలించిన రెండవ అంటియోకస్ థియోస్‌గను, తులమయను, రెండవ టాలెమీ ఫిలడల్ఫస్ (క్రీ పూ 285—47) ఈజిప్టు పరిపాలకునిగను మూడవరాజు అంతికిని మాసిడోనియా ప్రభువు అంటిగోనస్ గోనస్‌గను మాగను సైరీని రాజైన మోగస్ (క్రీ పూ 300—250)గను చరిత్రకారులు గుర్తించినందున వీరు అశోకచక్రవర్తి 14వ రాజ్య వత్సరమునాటి కాతని సమకాలీనులగుటవలన వారి వారి పరిపాలనా కాలములబట్టి అశోకుని రాజ్య పట్టాభిషేక కాలము నిర్ణయించుటకు వీలగుచున్నది క్రీ పూ 270—69 లలో అశోకుడు సింహాసనాధిష్ఠితుడయ్యెనని నిర్ధారణ చేయుచున్నారు అతని శాసనముల సహాయముతో అతని జీవిత విశేషములను ఈ క్రింది పట్టికలో నుదాహరించదగినవి

అభిషేచనము	—	క్రీ పూ 270—69
కళింగ విజయము	—	263—262
అశోకుని బౌద్ధమత స్వీకారము	—	, 261—260
బారాబరు గుహాలయములను అశోకుడు ఆజీవకులకు దానమొసగుట	—	259—256
శిలాశాసనములు I—IV ల లేఖన కాలము	—	,, 259—258
ధర్మమహామాత్రుల నియామకము	—	, 258—257
V—XIII శిలాశాసనముల లేఖనకాలము	—	, 258—256
14వ శిలాశాసనము లేఖనకాలము	—	,, 257—256
కోనాకముని స్థూప విస్తరణము	—	257—256
ఆజీవకులకు గుహాలయముల దానము	—	252—251
లుంబిని దర్శనము	—	,, 251—250
38వ రాజ్యవత్సరమున ఖైదులనుండి ఖైదీల విముక్తి	—	, 245—244
ఎఱ్ఱగుడి, సహస్రాం, వైరత్, బ్రహ్మగిరి మొదలగు ప్రదేశములలో శిలాశాసనములు లిఖింపజేయుట	—	, 245—244

బౌద్ధగ్రంథములలో అశోకుడు క్రీ. పూ. 285–394 సంవత్సరములలో ఉజ్జయినిని జయించెననియు, 285–78 మధ్యకాలంలో అచ్చట రాజప్రతినిధిగ నియమింపబడి విదిశ నగర వైశ్యప్రముఖుని కుమార్తె దేవిని పరిణయమాడి ఆమెవలన మహేంద్రుడను కుమారుని, సంఘమిత్రయను కుమార్తెను బడసెననియు తండ్రి బిందుసారుని మరణానంతరము రాజ్యసింహాసనమునకై అన్నదమ్ములతో కలహపడి అశోక నామముతో క్రీ. పూ. 270–269 లో అభిషేకము చేసికొనెననియు చెప్పబడియున్నవి రాజ్యమునకు వచ్చినప్పుడు రాజు బౌద్ధుడు కాడనియు అన్యమతస్థులైన బ్రాహ్మణ పండరంగ, పరివ్రాజక, ఆజీవక నిర్గ్రంథులాదిగ 60 వేలమందికి అన్నదానము చేయువాడనియు ఆ గ్రంథములు తెలుపుచున్నవి అశోకుడు తన నాల్గవ రాజ్యవత్సరమున బౌద్ధమతమును స్వీకరించి 84,000 స్థూప, ఆరామములను నిర్మాణముచేసి బౌద్ధ భిక్షుకుల కొసగెనట। ఆ తర్వాత అతని తమ్ముడు తిష్య, మేనల్లుడు అగ్నిబ్రహ్మ బౌద్ధమతమును స్వీకరించి సంఘ ప్రవేశమొనర్చిరట అశోకుని 6వ రాజ్య వర్షమున కుమారుడు మహేంద్రుడు, కుమార్తె సంఘమిత్ర సన్యసించిరి క్రీ. పూ. 266–64 లో ప్రియదర్శి నామముతో అభిషిక్తుడాయెనని 30వ రాజ్య వర్షమున అతని భార్య మరణింప తిష్యరక్షిత పట్టపురాణి యాయెనని, క్రీ. పూ. 284 88 లో అశోకచక్రవర్తి కీర్తిశేషుడాయెనని బౌద్ధమతగ్రంథములు తెల్పుచున్నవి వాటిలో చెప్పబడిన అశోకుని జీవిత విశేషములలో ముఖ్యమైనవి అతని రాజ్యాభిషేచనము బౌద్ధ మతావలంబనము ఏతత్ మతవ్యాప్తికై అతడొనర్చిన పుణ్యకార్యములు మాత్రమే చక్రవర్తిలో మానసిక వ్యథ కల్గించి యుద్ధవిముఖత కల్గించి ధర్మ మార్గానువర్తిని చేసిన కళింగయుద్ధ ప్రస్తావన ఇందు కానరాదు బౌద్ధగ్రంథములలో చక్రవర్తిగా రాజ్యాభిషేచనమునకేల ఇంతటి ప్రాధాన్యత నిచ్చిరో తెలిసికొనుట యవసరము

అభిషేకమొక క్రతువు పవిత్ర మంత్రములతో రాజు కాబోవు వ్యక్తిని సింహాసనముపై ప్రతిష్ఠించు కార్యము రాజుగా ఎన్నుకొన్న క్షత్రియుడు అభిషేచనానంతరము మూర్ధాభిషిక్త క్షత్రియుడగును రాజ్యాభిషేచనమనునది సిద్ధమైన ఆర్యుల ఆచారము దీనినెట్లు జరుపవలెనో వేదములందుగూడ సూచింపబడినది రాజ్యాభిషేక క్రతువు వాజపేయము, రాజసూయము, పునరభిషేకము, ఐన్ద్రాభిషేకమని నాల్గు విధములు ఇందు వాజపేయమున అభిషిక్తార్హుడైన క్షత్రియకుమారుడు 17 రథముల పోటిలో గెల్వవలెను తర్వాత నాతడు సతీసమేతుడై స్తంభాగ్రమందు నిల్పిన రథ చక్రముపై నాసీనుడై భూదేవి నారాధించిన పిదప అతనిని శతపథ బ్రాహ్మణ సూత్రముల ప్రకారము మేకచర్మమును పరచిన సింహాసనముపై నాసీనునిచేసి అధర్వుడు నాతని ప్రభువుగ ప్రజానురంజకుడుగ వర్ధిల్లునట్లాశీర్వదించి ప్రకటించవలెను

శతపథ బ్రాహ్మణమున రాజసూయము విపులముగ వర్ణితమైనది సాధారణముగ ఫాల్గుణ మాసమున నారంభించు నీక్రతువు రెండు సంవత్సరములకు పైగనే జరుప బడును ఎన్నో యాగములు, ఇష్టులు జరిపిన పిదప యాగ పరిసమాప్తి నొందిన తదుపరి

(1) రాజులను రాజోద్యోగులను సత్కరించుట (2) అభిషేచనము (3) దిగ్వ్యవస్థాపన (4) వ్యాఘ్రచర్మముపై నడచుట, (5) శునశ్శేపుని కథాశ్రవణము (6) శిలాగోగ్రహణము యుద్ధము (7) సింహాసనాసీనుడగుట (8) జూదము రాజు నిర్వహించవలసిన విధులు అభిషేచనము సవితా సత్య ప్రసవ అగ్ని, గృహపతి, సోమ వనస్పతి బృహస్పతి వాక్ ఇంద్ర, జ్యేష్ఠ, రుద్ర పశుపతి మిత్రవరుణ ధర్మ పత్యాదేవతా తర్పణము లతో రాజపురోహితుడుగాని, రాజభ్రాతగాని ఆరంభించవలెను పునరభిషేచనము, ఇతర రాజుల నోడించిన తదుపరి సేయు క్రతువు ఇందు రాజు కాబోవు వ్యక్తిని అత్తి చెట్టు కర్రలతో చేసిన సింహాసనముపై కూర్చుండబెట్టి పవిత్ర జలముతో నభిషేకించి రాజపురోహితుడాతనిని 'రాజ్ఞాం త్వం అధిరాజో భవేహ మహాన్తం త్వం మహీనాం సంరాజం చర్షణీనాం'' అను మంత్రోచ్చారణతో సింహాసనము నధిష్ఠింప జేయవలయును తర్వాత రాజు తన పురోహితునికి నమస్కరించి యాతని యాశీర్వాదములను పొందవలెను

ఇంద్ర మహాభిషేకమున రాజగు వ్యక్తికి పురోహితునివద్ద ప్రమాణస్వీకారము సింహాసనారోహణము, ఉత్క్రోశనము అభిమంత్రణాదులైన పిదప అభిషేచనము చేయవలెను

వాజపేయమును జేసి క్షత్రియుడు రాజై రాజసూయముతో ''సామ్రాట్'' లేక 'చక్రవర్తి'' యగునని కాత్యాయనుని శ్రౌతసూత్రములందు తెలుపబడియున్నది అన్నిటికన్న ఉత్తమోత్తమము దుస్సాధ్యము నైన క్రతువు అశ్వమేధము భవభూతి ఉత్తరరామ చరిత్రలో ''అశ్వమేధ ఇతి విశ్వవిజయినాం క్షత్రియాణాం ఊర్జస్వలః సర్వక్షత్రియ పరిభావీ మహాన్ ఉత్కర్ష నిష్కర్షః' అని వర్ణించియున్నాడు

'అశోక'', ''ప్రియదర్శి', ''రాజా'' అను శాసనములలో గానవచ్చు పదము లాతని బిరుదులో, నామములో అయియుండవచ్చును ఈ పదములు అతని అభిషేకముతో అత్యంత సంబంధము కల్గినవని కొందరు చరిత్రకారుల ఊహ

దీపవంశమునందు బిందుసారుని కుమారుడైన ప్రియదర్శునకు క్రీ పూ 218 సంవత్సరమున అశోక నామముతో అభిషేకము జరుపబడెనని చెప్పబడినది ఈ విషయమే బుద్ధఘోషుడు తన ''సుమంగల విలాసిని' కావ్యములో తెల్పియున్నాడు కాని మూల సర్వాస్తివాదుల గ్రంథమైన ''దివ్యావదానము'' ప్రకారము 'అశోక'' నామము నతని తండ్రియే పెట్టినట్లు తెలియుచున్నది

అశోకుని 'ధమ్మసావణ'' ములున్న గండ శిలాశాసనములు అతని తొలి రాజ్యవర్షముల నాటివని రూఢిగ తెల్పుట కాధారములున్నవి అందు మనకు కానవచ్చు పేర్లు ''ప్రియదర్శి'', ''రాజా'' అనునవి ఒక్క మాస్కి శాసనములో ''దేవానంపియస అశోకస'' అని ఉన్నను, అది గణింపదగ్గ మార్పుకాదేమో!

అశోకుని సంపూర్ణ రాజ్య బిరుదములు శిలా[illegible]
ఇవి అతని అభిషేకానంతరము 13 వ, 28 వ సంవత్సరముల నాటి [illegible] 12
రాజ్యవర్షమునుంచి 'ప్రియదర్శి రాజా లేక లాజా ఎయదశి' అను [illegible]ములు
వాడబడుచున్నట్లు రూఢియగుచున్నది ఇందు "లాజ లేక "రాజ" [illegible] శాను
మగధ రాజ్యాధినేతయని తెలుపుటకే చెప్పబడియున్నది

అటులైన శాసనములలో కన్పించు "ప్రియదర్శి" [illegible] చున్నది
అతని నామమునకా లేక బిరుదమునకా యున్నది విచారింపవ[illegible]న్నది [illegible] శాసనము
నందు అశోకుడు తన అభిషేకానంతర మూడు వర్షములకు పురి[illegible] ప్రియదర్శి బిరుదముతో
అభిషేకించుకొనెనని తెల్పుచుండుటచే అశోకుడు పునరభిషేక[illegible] చేసు
కొనెనని ఊహింప వీలగుచున్నది

అశోకుడు తన 12 వ రాజ్య సంవత్సరము తర్వాతనే ప్రియదర్శి బిరుద
మూనుటచేతను కళింగ యుద్ధానంతరము ఆ రాజ్యము నా[illegible] చి [illegible] మూలక
ముగ 'మహాప్తం మహీనాం' అని తన ప్రతిష్ఠ సార్థకపర చెకొనెను

పాళిగ్రంథములలో అశోకుడు మగధ సింహాసనము [illegible]చుటకు తన
99 మంది తమ్ములను చంపెననియు, ఒక్క [illegible] (దివ్యావదాన మందు
సుసీముడను నామము కలదు) మాత్రము [illegible]ధింపక విడిచి పుచ్చెనని చెప్పబడియున్నది
అశోకుని శాసనములలో నెచ్చటను నీ భ్రాతృవ[illegible] సూచింపబడలేదు [illegible] అతని
అన్నదమ్ముల సంసారములు పాటలీపుత్రమునందును ఇతర పట్టణములందును ఉన్నట్లు
సూచింపబడియున్నది పాళిగ్రంథముల ప్రకారము అశోకుని కొకసోదరు[illegible] యున్నట్లును
ఆమె కుమారుడైన అగ్నిబ్రహ్మకు తన కుమార్తె సంఘమిత్ర నిచ్చి వివాహము చేసినట్లు
తెలియుచున్నది

అశోకుని ధర్మము

అశోకుని శిలాశాసనములలోని ముఖ్య సందేశము 'ధర్మ' మను పేర బరగుచున్నది. ఈ 'ధర్మ' శబ్దము బౌద్ధమత పరముగా వాడబడినట్లు మూడవ శిలాశాసనమున తెల్పబడినను యింతవరకు ఈ పదము కేవలము అశోక సార్వభౌముడు ప్రచారము చేసిన నీతి, నియమములనే సూచించుచున్నవి. ప్రాయశః వారు బౌద్ధమతము నా రూపముగనే గ్రహించిరేమో! అతని నీతి సూత్రములకును దీర్ఘనికాయమందు 'బుద్ధుడు' 'శ్రిగాలునకిచ్చిన సందేశములకును, సామ్యమెక్కువగనే కన్పట్టుచున్నది.

బౌద్ధ వాఙ్మయమునందు అశోకుడు బౌద్ధమతము నవలంబించి, ఉపాసకుడై, బౌద్ధుల నాదరించెనని పలుచోట్ల చెప్పయున్నది. అశోకుని శాసనములలో కూడ నాతడు మతాంతరుడై అశోకారామములను పాటలీపుత్రమున నిర్మించుటయేగాక బౌద్ధమత వాస్తుల వ్యాప్తికై 84 000 స్తూపములను గూడా నిర్మించినట్లు తెలిపియున్నారు. పలుచోట్ల బుద్ధుని తన ప్రభువుగ సంబోధించుట, బౌద్ధమతమే నిజమైన మతమనుటయు గలదు. బుద్ధునియందు, అతని ధర్మమునందు అతడేర్పరచిన సంఘమునందు తన కమిత విశ్వాసమున్నట్లు చాటుటయేగాక బౌద్ధసంఘములలో, బౌద్ధ సన్యాసులకు, తదితరులకు పఠించుట కనువైన బౌద్ధమత సూక్తులను తానే నిర్ణయించినట్లు శాసనస్తంభములలో చెప్పుకొనియుండెను. తన రాజోద్యోగులకు పతితులైన సన్యాసులను సన్యాసినులను సంఘబహిష్కృతులనుచేయ నాజ్ఞాపించి, సంఘజీవితమును కట్టుదిట్టమొనరించెను. తాను స్వయముగ, బౌద్ధతీర్థములైన "బుద్ధగయ" "లుంబిని" మొదలైన క్షేత్రములను దర్శించి, స్తూప నిర్మాణముల నొనరించి, తన శాసన శిలలపై బౌద్ధ చిహ్నముగ శ్వేతగంధ హస్తి ప్రతిమల మలపించి, తథాగతుని యెడ తనకుగల భక్తి ప్రపత్తులను చాటెను.

మతావలంబనకు పూర్వము అశోకుడు పాపకార్య నిరతుడట! తొంబది తొమ్మిది మంది సహోదరులను వధించినందువలనాతనికి 'కాలాశోకుడని' అన్వర్థ నామము కల్గెనట. బౌద్ధమత మవలంబించి, "ధర్మాశోకు"డయ్యెనట. ఈ విషయములదెల్పు బౌద్ధ గ్రంథములు విశ్వాసార్హములు కాకపోయినను కళింగ యుద్ధానంతరము చక్రవర్తియందు గొప్ప మార్పు కల్గినది. అతనికి హింస యనిన జుగుప్స ఏర్పడి యుద్ధ విముఖతను బహిరంగముగ ప్రకటించి, తన మహానసమందు దినదినము వధింపబడు పశుపక్ష్యాదుల సంఖ్య గూడ తగ్గించి, అహింసా ధర్మసూత్రములకు ప్రాధాన్యత నిచ్చెను. తత్పూర్వము మృగయా వినోద యాత్రలు జరుపు వాడుకను మాని తీర్థయాత్రలు చేయుచు ప్రజా హృదయములను రంజింపజేయ ప్రయత్నించెను. తను క్షేత్రయాత్రలను మానుటయే

గాక తన సంతతి రాజులకు యుద్ధము జనక్షయ కారణమని, భేరీ ఘోషలకన్న ధర్మ ఘోషలే శ్రేయమని తన రాజ్యములో నేగాక ఇతర రాజ్యములలో గూడ ప్రజలను ధర్మాభి ముఖులుగ జేయ ప్రయత్నించవలెనని బోధించెను

బౌద్ధము నాదరించి, దానికి విశ్వవ్యాప్తి కల్గించినది అశోక సార్వభౌముడే అతని ధర్మానుశాసనముల ద్వారా ప్రకటితమైన ధర్మము, బౌద్ధ ధర్మమున కన్న భిన్నము బౌద్ధమతమునకు ముఖ్యములైన నిర్వాణము చతురార్య సత్య ములు అష్టాంగిక మార్గముల ప్రస్తావన ఈ శాసనములలో నెచ్చటను కన్పించదు అతఁ డెల్లప్పుడు స్వర్గ సౌఖ్యములను గూర్చి శాశ్వతానందములను గూర్చియే ప్రసంగించెను

ఇందువలన అతనికి బౌద్ధసంఘ నిబంధనల గురించిగాని, బౌద్ధధర్మసూత్రములను గురించిగాని తెలియదనుటకు వీలులేదు అశోకుని మతమున, జన్మాంతరమందు సుఖ శాంతులు పొందవలెనన్న ఈ జన్మమునందు తాను ధర్మమవలంబించి, ఇతరులచే నవ లంబింపఁజేయుటయని ఇందు అశోకుని "ధర్మ" మునకు బౌద్ధ ధర్మపదము' నందలి సూక్తులకు కొంత సామ్యముఁగలదు అశోకుని ధర్మానుశాసనములు ముఖ్యముగ, నీతి నియమ సూచకములు అతని మతమున పాప చింతన లేకుండుట పుణ్యకార్యాచర ణము, కరుణ, దయ, సత్యము, శౌచము, శీలము ఆత్మనిగ్రహము సత్సంకల్పము అహింస, క్రోధము లేకుండుట, మొదలగు సద్గుణములు కల్గి, వాటిని పాటించుటయే ధర్మ మార్గానుసరణము ఇవిగాక, పెద్దలయెడ భక్తి, పిన్నలయందు, బంధువులయందు ఆదరము మితాహారము, మితవ్యయము, బ్రాహ్మణుల, శ్రమణుల, వయోవృద్ధుల, గౌరవించి ఆదరించుట బంధుమిత్రులయెడ ప్రీతి, మొదలైన లక్షణముల నందరు కల్గియుండవలెనని కోరెను ఇట్టి సద్గుణ సంపద గల్గి, సత్కార్యాచరణమే అశోకుఁడు ధర్మాచరణమనెను కార్యసిద్ధికి వినయవిధేయతలు, సాధికత, ధర్మచింతన, ఆత్మవిమర్శ చాల అవసరమని అశోకుడు తెలిపియున్నాడు

అశోకుడు వైరభావమును, దుష్ప్రవర్తనను, అసహనమును, అసూయను నిర సించి, ప్రాణ మత్యంత పవిత్రమైనదని ప్రాణిహింస మానమని బోధించెను ఈ పరమా ర్థము కొఱకై విందులు, వినోదములయందు సహజముగా జరుగు పశువధను మాన్పించెను విహారయాత్రలు, సమాజములు, మతవిషయకమై, జ్ఞాన సముపార్జనకు తప్ప నిషేధించెను

మానవ ప్రాణములతో పాటు, రాజుయొక్క ప్రజాక్షేమమును గుర్తించి, ప్రజో పయోగములైన కార్యముల చేయుచు, ప్రజలను తన బిడ్డలవలె కాపాడి రక్షించెను బౌద్ధమతమునందు తన ఆసక్తి మెండైనను, పరమత ద్వేషము కించిత్తైనను లేక సకల మతస్థులను సమముగ నాదరించి, తన మత సహిష్ణుతను తన పన్నెండవ శిలాశాసనమున తెలియజేసెను

అశోకుని 'ధర్మము' సర్వజన సమ్మతము, సార్వకాలికము, సర్వ మత సారము దానికి దేశ, కాల, పాత్రాది అవధులు లేవు
